స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి డిసెంబర్ మొదటి వారం నాటికి అన్ని మండలాలలో అందుబాటు లోకి వచ్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూమ్ నందు సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతి పై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 1 నవంబర్ 2025 — 8 పేజీలు

పదోన్నతి కోసమే నాటకం

- ప్రమోషన్ కోసం అడ్డదార్లు
- సహకరిస్తున్న కార్యాలయ సిబ్బంది
- కడప ప్రాంతీయ వైద్య ఆరోగ్యశాఖ లీలలు
- మహిళా ఆఫీస్ సూపరింటెండెంట్ బంధువు పేరుతో బోగస్ చెవుడు సర్టిఫికెట్స్..

విశాలాంధ్ర-కడప: వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం నందు రోజుకొక అక్రమాలు వెలుగు చూస్తానే ఉన్నాయి అక్రమాల పరంపర అడ్డుకట్ట వేయనాధుడే కరువైనది. తాజాగా ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో వైద్య ఆరోగ్య శాఖలోని సీనియర్ అసిస్టెంట్ల నుండి ఆఫీసు సూపరింటెండెంట్ క్యాడర్ ఉద్యోగుల పదోన్నతి కోసం నిన్నటి రోజున రిలీజ్ చేసిన ఫైనల్ సీనియార్టీ లిస్టు నందు అనూహ్యంగా "హీరింగ్ హ్యాండీక్యాప్డ్" కోటాలో వికలత్వం ఉన్నట్లు తిరుపతికి చెందిన రుయా హాస్పిటల్ కి చెందిన ఒక సీనియర్ అసిస్టెంట్ పేరును చేర్చడం గందరగోళమునకు దారితీసినది. వివరాల్లోకెళ్తే గత 2సంవత్సరం నుండి హీరింగ్ హ్యాండీక్యాప్డ్ కోటా కింద ఖాళీగా ఉన్న ఆఫీస్ సూపరింటెండెంట్ పోస్ట్‌కు అర్హుల జాబితా మీద అభ్యంతరాలు రావడం అప్పటివరకు ఉన్న హీరింగ్ హ్యాండ్ క్యాప్డ్ ఉద్యోగుల అభ్యంతరాలపై విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ రెఫర్ చేయడం జరిగినది. తాజాగా తిరుపతి రుయా హాస్పిటల్‌లో పనిచేయు ఒక సీనియర్ అసిస్టెంట్ గతంలో సీనియార్టీ లిస్టు తయారు చేయనప్పుడు "హియరింగ్ హ్యాండీ కేప్డ్ " కోటా కింద లేని ఉద్యోగి అనూహ్యంగా తనకు 80% చెవుడు కలిగి ఉన్నట్లు తెరపైకి రావడము ఆశ్చర్యము కలిగిస్తున్నది. ఇతను సర్వీస్ సర్టిఫికెట్ నందు కానీ ఉద్యోగము నియామకం పొందినప్పుడు ఎక్కడ "వినికిడి లోపం" లేదు అనూహ్యంగా ప్రమోషన్ల కోసం హీరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉన్నట్లు చూపించడం పట్ల ఇప్పటికే అధిక శాతం హీరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉన్న సీనియర్ అసిస్టెంట్లు పలు అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగినది. తాజాగా ఈరోజు హీరింగ్ హ్యాండ్ గతంలో లేకపోయినా కొత్తగా సృష్టించుకుని వచ్చిన తిరుపతి రుయా హాస్పిటల్ కి చెందిన సీనియర్ అసిస్టెంట్ అలాగే వారి బంధువు ప్రస్తుతం రీజనల్ డైరెక్టర్ ఆఫీసులో పనిచేయుచున్న ఒక మహిళ సూపరింటెండెంట్ పాత్ర పై రీజనల్ డైరెక్టర్ కి మరియు డిప్యూటీ డైరెక్టర్ వారికి "డిజాబులిటీ యూనియన్" తరపున కంప్లైంట్ చేయడం జరిగినది. రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ వారు ఆఫీస్ సిబ్బందిపై దృష్టి పెట్టి రోజుకొక అవినీతి అక్రమాలు చేయుచున్న సిబ్బందిపై చర్యలు తీసుకొని వాస్తవంగా వినికిడి లోపము ఉన్నవారికి జీవో నెంబర్ 2 ప్రకారము డిసాబులిటీ కోటా కింద అపాయింట్ అయిన వ్యక్తులకు మాత్రమే ప్రమోషన్ ఇవ్వాలని అడ్డదారిలో డిజాబ్లిటీ సర్టిఫికెట్ తెచ్చుకొనుచున్న సదర సీనియర్ అసిస్టెంట్ మరియు వారికి సహకరించిన ఆఫీస్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని యూనియన్ తరపున కోరడమైనది. బుధవారం నాడు రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్యని కలిసి మాట్లాడగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటాం ప్రభుత్వ నిబంధనలు మేరకు పదోన్నతి కల్పిస్తాం. నీలకంఠ నాయుడుకు న్యాయం చేస్తాం.

సరోజమ్మకు ఘన నివాళి ఎమ్మెల్యే ఆకేపాటి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి పంచాయతీ సర్పంచ్ రామ జయచంద్ర మాతృమూర్తి సరోజమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ వైస్ ఎంపీపీ రెడ్డమ్మ ఎంపీటీసీలు నాగేశ్వర నసీమా, జనసేన పార్టీ నాయకులు రామా శ్రీనివాస్, రామునాయక్ రెడ్డయ్య, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లాలో ఔత్సాహిక పారి శ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐ ఈపిసి)సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరు కూరి అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత వి స్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమ న్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. పరిశ్రమల ప్రమోషన్‌కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన

..మిగతా 2లో

అమరవీరుల త్యాగాలు మరువలేనివి: ఎస్పి

విశాలాంధ్ర-కడప: దేశ భద్రత, సమాజ రక్షణ కోసం అశువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ కొనియాడారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పి నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద క్యాండిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఎస్పి మాట్లాడుతూ గత పది రోజులుగా పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ఓపెన్ హౌస్, బ్లడ్ డొనేషన్ క్యాంపు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

..మిగతా 2లో

ట్రాక్టర్ తిరగబడి.. రైతు దుర్మరణం

- కుమ్మరి వారి పల్లిలో విషాదం

విశాలాంధ్ర-అట్లూరు: ట్రాక్టర్ కిల్లర్ క్రిందపడి వరి మడిలోనే రైతు దుర్మరణం చెందాడు. ఈ విషాద ఘటన అట్లూరు మండలం చిన్నరాచపల్లె గ్రామంలో శుక్రవారం జరిగింది. కుమ్మరివారిపల్లి గ్రామానికి చెందిన దగ్గుల అంజిరెడ్డి (53) ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో మాడపూర్ గ్రామపంచాయతీ కుమ్మరి వారి పల్లి గ్రామం నుండి దగ్గుల అంజిరెడ్డి తన ట్రాక్టర్ ను నడుపుకుంటూ చిన్న రాచపల్లి బాలరాజు వెంకట సుబ్బరాజు పొలంలో దున్నుతుండగా ట్రాక్టర్ వరి మడిలో ఇరుక్కు పోయింది. దాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తుండగా, పవర్ ట్రిల్లర్ వెనక్కి బోల్తా పడింది. ప్రమాదవశాత్తు అంజిరెడ్డి కిందపడటంతో ఆయనపై టిల్లర్ పడి గట్టిగానొక్కేసింది. దీంతో అంజిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. భర్త మృతితో భార్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

వైఎస్ కోటను ఢీకొట్టేందుకు రెడీ

- మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- సమయం కూడా ఇదే
- టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కీలక వ్యాఖ్యలు

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ కోటను ఢీకొట్టేందుకు సిద్దంగా ఉన్నామని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోవు మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలోని రాజారెడ్డి వీధికి చెందిన సాయి, కుటుంబ సభ్యులు మరికొంత మంది బంధువులు పెద్ద ఎత్తున శుక్రవారం వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరిని బీటెక్ రవి కండువాగప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించామన్నారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు

..మిగతా 2లో

క్లుప్తంగా

నీటి నాణ్యత ప్రమాణాలు పరిశీలన

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మండల పరిధిలోని చిలుమకూరు గ్రామంలో శుక్రవారం జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఓబులమ్మ జియల్ఎస్ఆర్, నీటి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఆమె గ్రామంలోని పారిశుద్ధ్యం స్థితిగతులపై ఆరా తీశారు. నీటిట్యాంకులను నిబంధనల మేరకు శుభ్రపరుస్తుండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డిఎల్డివో రామాంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణయ్య, సర్పంచు, ఉద్యోగులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: స్థానిక విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో శివనామ స్మరణతో మార్మోగింది. సేవకుడు శనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి, లలితా హోమము, సర్వ మంగళ పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుడికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మండలంలోని టీ.సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం తాసిల్దారు శ్రీరాములు నాయక్ తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేసి విద్యా బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు.

హరికృష్ణ కుమార్తె వివాహంలో నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ విద్యాసంస్థల అధినేత వికాస్ హరి కుమార్తె వివాహ వేడుకలు ప్రొద్దుటూరు లోని రాయల్ రిసార్ట్ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైనారిటి నాయకులు వివిఎస్ అమీర్ బాబు, పాల్గొని వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు. ఈ వేడుకలలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిది అమూరి బాలదాసు రాష్ట్రం మైనారిటి ప్రధానకార్యదర్శి సివిస్ నాజరాలి పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గొలుసు దొంగ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కలసపాడు మండలంలోని సిద్దమూర్తి పల్లె ఆంజనేయస్వామి గుడివద్ద ఒక మహిళ వ్యవసాయ పనులు పూర్తిచేసుకొని గడ్డిమోపు ఎత్తుకొని ఇంటికి పోతుండగా ఒక ఆగంతకుడు ఆమెకు కత్తి చూపించి బెదిరించి మెడలో వున్న ముదున్నర తులాల బంగారు గొలుసు అపహరించుకొని పారిపోయిన విషయం తెలిసిందే. దీని మీద కలసపాడు పోలీసులు కేసు నమోదుచేయడం జరిగింది. దీనికి సంభందించి చైన్ స్నాచర్‌ను పోరుమామిళ్ల మలకత్తువ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, నీటి ముక్కల గ్రామానికి చెందిన దక్షిణాన ఏడు కొండలు అని, ఇతను ప్రకాశం జిల్లాల్లో నాలుగు కేసుల్లో జైలుకు పోయి రావడం జరిగిందని, పాత నేరస్తుడని సిఐ తెలిపారు. ఏడుకొండలుపై మైదుకూరులో రెండు కేసులు, కలసపాడులో ఒక కేసు, పోరుమామిళ్లలో ఒక కేసు ఉన్నట్లు సిఐ శ్రీనివాసులు విలేఖరుల సమావేశంలో చెప్పడం జరిగింది. చైన్ స్నాచింగ్ లతో బాటు బైకు దొంగతనాలు కూడా చేసేవాడు. ప్రస్తుతం పోరుమామిళ్ల పట్టణంలో సన అనే ట్రాన్స్ జండర్‌తో సహజీవనం చేస్తున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇతని వద్దనుంచి మూడున్నర తులాల బంగారు గొలుసుతో బాటు, సెల్ ఫోన్, దొంగలించిన రెండు బైకులను పోలీసులు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. పొలాల్లో పనులకు వెళ్లే మహిళలు, వాకింగ్‌కు వెళ్ళేవాళ్ళు అప్రమత్తంగా వుండాలని, ఎవరి మీదయినా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి, కలసపాడు ఎస్ఐ తిమోతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ కోటను ఢీకొట్టేందుకు రెడీ

మొదటి పేజీ తరువాయి

పులివెందుల పర్యటనకు రానున్నారని తెలిపారు. ఈ లోపు అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలలో గెలిపే పరమావధిగా అడుగులు పడుతున్నాయి అన్నారు. వందలాది కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. ఎన్నికల నాటికి పులివెందుల ప్రాంతంలో టిడిపి తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అవమానాలు భరించలేకే టిడిలో చేరాం

కూటమి సంక్షేమానికి మా మద్దతు ఉంటుందని టిడిపిలో చేరిన వారు తెలిపారు. టిడిపిలో చేరిన అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు అడుగడుగునా అన్యాయం అవమానం జరిగిందన్నారు. అధికారంలో ఉన్నంత వరకు తమను ఏనాడు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తమ అవసరం ఉందని గుర్తించి టిడిపిలోకి వెళ్ళొద్దంటూ బతిమలాడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పట్ల తాము ఆకర్షితులమై స్వచ్ఛందంగా బీటెక్ రవి సమక్షంలో పార్టీలో చేరామన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

పెంపొందించాలన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబంధిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్దన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ పీడి రాజ్యలక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి: ఎస్పి

మొదటి పేజీ తరువాయి

ఈ రోజు క్యాండిల్ ర్యాలీలో అమరవీరులకు నివాళి అర్పించడంతో వారోత్సవాలు ముగుస్తాయన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా చేసుకుని వారి ఆశయాలను నెరవేర్చేలా అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ వద్ద ప్రారంభమై క్యాండిల్ ర్యాలీ ఎన్.టి.ఆర్ సర్కిల్ మీదుగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంది.ఈ క్యాండిల్ ర్యాలీ లో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు పోరాడి అమరులైన పోలీసుల త్యాగ నిరతికి ఇదే మా జోహార్లు అంటూ ప్రజలు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి పి.నాగేశ్వర రావు, కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, ఆర్.ఐలు, నగరంలోని సి.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: దేశానికి ఎనలేని సేవలందించిన ఉక్కు మహిళగా స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కీర్తి గడించినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్ స్పష్టం చేశారు. కడపలో శుక్రవారం రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధితో పాటుగా దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేశారని కొనియాడారు. బ్యాంకుల జాతీయకరణతో పాటు రాజభరణాలను రద్దుచేసి సదరు సంపదను జాతీయం చేశారన్నారు. భావితరాలకు ఇందిరాగాంధీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె బాటలోనే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు.

టిటిడి కల్యాణ మండపాలను పునరుద్దరించేందుకు చర్యలు

విశాలాంధ్ర-పులివెందుల: టిటిడి కల్యాణ మండపాలనను పునరుద్దరించేందుకు చర్యలు ప్రారంభిస్తామని టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి తెలిపినట్లు ఆ పార్టీ నాయకులు వెల్లడించారు. తిరుపతిలో టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డిని శుక్రవారం తొండూరు మండల ఇన్చార్జ్ శివ మోహన్ రెడ్డి, తొండూరు మండల సింగిల్ విండో అధ్యక్షుడు పందిళ్ళ పల్లె సూర్యనారాయణ రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ సూరా రెడ్డిలు కలిశారు. టిటిడి పరిధిలో ఉన్న రీ మోడలింగ్ చేసిన కళ్యాణ మండపాలు అన్నింటినీ పునః ప్రారంభించాలని కోరడంతో భానుప్రకాష్‌రెడ్డి పై విధంగా స్పందించారు. ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందన పట్ల హర్షం వ్యక్తంచేశారు.

ప్రైవేటీకరణపై పునరాలోచించుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి పునరాలోచించుకోవాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. వైసిపి అధినేత జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని 3,19,27 వార్డులలో వైద్యకళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా శుక్రవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ రాష్ట్ర నాయకులు చంద్రమౌళి,రసూల్, స్థానిక కౌన్సిలర్లు పద్మావతి, రామాంజనమ్మ, రజియా స్థానిక నాయకులు కనక, కుమార్, సురేంద్ర, నాగరాజు కొంగనపల్లి రవి, ఉలిమెల్ల గ్రామ నాయకులు గోపాల్ రెడ్డి, జన, సుదర్శన, రఘు తదితరులు పాల్గొన్నారు.

మీ డబ్బు-మీ హక్కు ప్రజలలో అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-రాయచోటి: మీ డబ్బు- మీ హక్కు కార్యక్రమం ద్వారా క్లైమ్ చేయని నగదుపై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తన చాంబర్లో మీ డబ్బు-మీ హక్కు అనే నినాదంతో లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంకు వారు రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో భారతదేశ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు తమ పేరుతో ఉన్న క్లైమ్ చేయని ఖాతాలు లేదా ఇతర ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పిస్తుందన్నారు. సమస్యను పరిష్కరించడం కోసం ఆర్బిఐ, సెబి, ఐఆర్డిఏఐలు సమన్వయంతో మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. సరైన డాక్యుమెంట్లను సంబంధిత బ్యాంకులలో సమర్పించి క్లైమ్ చేయని నగదును తిరిగి పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం ఆంజనేయులు, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది వన్నూరు భాష తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- 193 మంది వీధివిక్రయదారులకు రూ. 31.50 లక్షలు పంపిణీ
- డ్వాక్రా మహిళలకు రూ.1.20 కోట్లు మంజూరు
- ఖాతాదారులకు యూనియన్ బ్యాంకు మెరుగైన సేవలు
- రీజనల్ హెడ్ లక్ష్మితులసి స్పష్టీకరణ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా యూనియన్ బ్యాంకుపనిచేస్తోందని ఆ బ్యాంకు కడప రీజియన్ హెడ్ లక్ష్మి తులసి స్పష్టం చేశారు. బ్యాంకు ఎర్రగుంట్ల శాఖ ఆధ్వర్యంలో 193 మంది వీధివిక్రయదారులకు పీఎం స్వా నిధి పథకం ద్వారా రూ 31.50 లక్షల విలువైన చెక్కును శుక్రవారం ఇక్కడ ఆమె అందజేశారు. అలాగే డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.1.20 కోట్లుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణాలు పొందిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ సంవృద్ధి అమలులో యూనియన్ బ్యాంకు ముందంజలో ఉందని లక్ష్మీ తులసి గుర్తు చేశారు. బ్యాంకు ద్వారా అందే తక్కువ ప్రీమియం గల ఇన్సూరెన్స్ పథకాలైన పీఎం సురక్ష బీమా, పీఎం జీవనజ్యోతి బీమా, అటల్ పెన్షన్ లని ఆమె వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సురేంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ శరత్, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, మెప్మా టిఎంసి నాగేంద్ర, సి ఓలు వసంతు, హరితతో పాటురుణ గ్రహీతలు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయము

పులివెందుల మండలము, కడప జిల్లా

తేదీ: 31-10-2025

ఇందు మూలముగా తెలయచేయడమేమనగా,

కడప జిల్లా పులివెందుల మండలము నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా మంజూరు కాబడిన పనులకు గాను ఈ క్రింద తెలిపిన మెటీరియల్‌ను సరఫరా చేయుటకు షీల్డ్ కవర్ ద్వారా కొటేషన్ ఇవ్వవలసినదిగా తెలియచేయుచున్నాము.

వ.సంఖ్య	మెటీరియల్	పరిమాణం (Cum)
1	GSB	4000
2	WMM	4000
3	20 MM Metal	100
4	12 MM Metal	60
5	40 MM Metal	50
6	Bituminous	650
7	Cement OPC 53 Grade	1300 Bags

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పులివెందుల మండలము

హౌస్ కమిటీ డైరెక్టరు మహబూబ్‌బాషాకు స్వాగతం

విశాలాంధ్ర-పులివెందుల: ఏపీ హజ్ కమిటీ డైరెక్టరు ఛ్ మహబూబ్ బాషా పులివెందుల నుంచి కర్నూల్‌కి చేరారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ సభ్యులు నూరి మన్సూర్ అలీ ఖాన్ ఆయనకి స్వాగతం పలికారు అలాగే కర్నూల్ మున్సిపల్ కార్పొరేటర్లు, టిడిపి ఇన్చార్జిలతో సాధారణంగా ఆయనతో కలవడం జరిగింది. నిన్న జరిగే ఏపీ సి డి సి డైరెక్టర్ మనోజ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విందులో మంత్రి టీజీ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

వెనకరబూచిల ఆటలాడుతున్న కరెంట్ సబ్‌స్టేషన్

విశాలాంధ్ర-చిట్వేలి: విద్యుత్ శాఖ అధికారిపై ప్రజలు విసిగిపోతున్నారు. మేనకర బూ చిల ఆ సబ్ స్టేషన్ లో వ్యవహారం నడు స్తుంది. బ్రేకర్లు, ఉండవు సిటీలు పోతే మా ర్చారు. రోజుకు 10 నుండి 20 సార్లు ఆఫ్ చేసి ఆన్ చేస్తే చిన్నపాటి గృహాలలో ఉన్న ఎ లక్ట్రికల్ పరికరాల దుస్థితి ఏమిటని ప్రజలు తల పట్టుకుంటున్నారు. అదెక్కడో కాదు చి ట్వేలి పట్టణంలో ఉన్న సబ్‌స్టేషన్ దుస్థితి. ఎన్నిసార్లు చెప్పినా ఆ అధికారికి ఏమి పట్టదు అన్నీ వింటాడు ఏమీ చేయడు అన్న విధంగా 9సంవత్సరాల నుండి ఆడిందే ఆట పాడిందే పాటగా తయారై ఉన్నత స్థాయి అధికారులు ఏమైనా చొరవ చూపుతారు అనుకుంటే వారు కూడా ఇదే బాటలో ఉన్నారనే విమర్శలు గొప్ప మంటున్నాయి. అన్ని పుత్తూరు కల్లు కట్టినట్టుగా ఆ సబ్ స్టేషన్ లో కంటికి కనపడతాయి కానీ ఆ అధికారికి మాత్రం కనపడవు అక్కడ విధులు నిర్వహిస్తున్న వారు చిమ్మ చీకటిలో విధులు నిర్వహించాల్సిందే సబ్‌స్టేషన్ చుట్టూ ఒక్క బలుపు కూడా వెలగదు. ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న ఆయన తీరుపై విద్యుత్ వినియోగదారులు విసిగిపోతున్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఇకనైనా ఆ సబ్ స్టేషన్ను సందర్శించి పరికరాలను మార్చే విధంగా చొరవ చూపితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదని భావన వెల్లడవుతుంది. ఉన్నత స్థాయి అధికారుల సమక్షంలో ఏమన్నా అడుగుదామని ప్రజలు పోతే ఏదో ఒక మభ్యపెట్టే మాటలు చెప్పి మాట మార్చి వారిని మాట్లాడకుండా చేయడం ఆ అధికారి నైజంగా మారింది. కీలకంగా విద్యుత్ శాఖ వ్యవహరించాల్సిన తీరు మారకపోతే వినియోగదారులు చిట్వేలి మండలంలో ఆ అధికారిపై రోడ్డు ఎక్కే అవకాశాలు కూడా ఉన్నాయనేది సమాచారం. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి సమస్యలకు పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

న్యూస్ రీల్

చేనేత మగ్గం గుంతలను పరిశీలన

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని మాధవరం-1 పరిధి పార్వతీపురం లోని చేనేత కార్మికుల మగ్గం గుంతలను శుక్రవారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాలరామయ్య పరిశీలించారు. బాధితుల వినతి మేరకు చేనేత కార్మికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రామయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. దీంతో సామాగ్రి దెబ్బతినడమే కాకుండా కూలి పనులు కూడా నిలిచిపోయాయన్నారు. ఈ కారణంతో కుటుంబ పోషణ భారంగా మారి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులను ఆదుకునే దిశగా చర్యలు చేపడతామని రామయ్య తెలిపారు.

ఘనంగా సర్దార్ జయంతి

విశాలాంధ్ర-సుండుపల్లె: స్వాతంత్ర సమర యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి.సుండుపల్లిలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విజయకుమార్, దేవల నాయక్, హరికుమార్, సంపతి వెంకటరమణ, శ్రీరాముల నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలికల కథ సుఖాంతం

విశాలాంధ్ర-గాలివీడు: అరవీడు గ్రామానికి చెందిన జాస్మిన్, జుబేదా అనే ఇద్దరు బాలికలు అదృశ్యమైన ఘటన కేసు సుఖాంతమైయ్యింది. ఈకేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు, 24గంటలు గడవకముందే ఛేదించారు. శుక్రవారం గాలివీడు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సీఐ కొండారెడ్డి వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ అనుబిల్లి ఆదేశాల మేరకు 12బృందాలతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు,సీసీ పుటేజీల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని నెల్లూరు జిల్లాలోని కసుమూరు దర్గా వద్ద బాలికలను గుర్తించి స్టేషన్‌కు తరలించారు. అనంతరం తాసీల్దార్ ముందు హాజరుపరిచి స్టేట్మెంట్ ను రికార్డ్ చేశామన్నారు. ఈవిచారణలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబానికి భారం కాకూడదన్న ఉద్దేశ్యంతో ఉద్యోగం చేసుకోవాలన్న ఆలోచనతో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు బాలికలు వెల్లడించారని తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం బాలికలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా తల్లిదండ్రులకు కొన్ని సూచనలు చేస్తూ పిల్లలపై ప్రేమతో పాటు నిశితమైన గమనిక ఉంచాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఏమి చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి పెట్టాలని సీఐ సూచించారు. అలాగే గంజాయి, కోడి పందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, జిల్లా వెల్ఫేర్ అధికారిణి శైలజ పాల్గొన్నారు.

ఇందిరా గాంధీకి నివాళులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి ఆదేశాల మేరకు జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ ఆధ్వర్యంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం పాత రిమ్స్ కూడలిలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, పాత రిమ్స్ నందుగల ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిస్ట్రిక్ట్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ గఫార్, రైతు విభాగం నాయకులు రామచంద్రారెడ్డి, డివిజన్ ఇన్చార్జులు అంజన్ కుమార్, దాసరి శ్రీనివాసులు, సాదిక్ పాల్గొన్నారు.

లింగాలలో రన్ ఫర్ యూనిటీ

విశాలాంధ్ర-లింగాల: జాతీయ ఏకతా దివస్ సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు లింగాల మండలంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, పులివెందుల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎవ్వీ రమణ పర్యవేక్షణలో, లింగాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇప్పట్ల సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రతిభా బాలికల గురుకుల పాఠశాలలో జరిగింది. విద్యార్థులు "దేశం ఒక్కటే - మనం ఒక్కటే", "జాతి ఐక్యతకు మన కర్తవ్యమే బలం" వంటి నినాదాలు చేస్తూ పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-సుండుపల్లె: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినీ విద్యార్థులతో రాజ్యాంగంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండే విధంగా వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలను పోటీలను ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంపతి వెంకటరమణ భారత రాజ్యాంగంపై మండల స్థాయి పోటీలను నిర్వహించి నియోజకవర్గ స్థాయికి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. విజయ్ కుమార్, దేవలనాయక్, హరి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

విశాలాంధ్ర-చిట్వేలు: మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారి స్వగృహాలనికి వెళ్లి అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,మరియు రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. సంధ్యాల శ్రీనివాసులు రెడ్డి రూ.1,18,881, సింగమల సుబ్రహ్మణ్యం రూ.14,000, తుపాకుల నాగభూషణం రూ.69000, జల్లి సునీత రూ.4,50,000 లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఏదోటి రాజా నాయుడు, మాదాసు నరసింహ, శివప్రసాద్ రాజు, మద్దూరు మన్మధ,వెంకట సుబ్బయ్య, యానాది రాజు, మహేష్ రెడ్డి, పెద్దం గారి సాయి, పవన్ రాజు, చంద్ర, బండారు మణి, నాగేంద్ర, శివ, ఎన్డీఏ కూటమి నాయకులు, ఆయా గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్వేలిలో పారిశుద్ధ్య పనుల్లో సిబ్బంది నిమగ్నం

- శుభ్రత పరిశుభ్రతపై ప్రజలు సహకరించాలి
- ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-చిట్వేలు: పారిశుద్ధ్యం పనులపై రాజీ పడమని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చొరవ చూపుతామని శుభ్రత పరిశుభ్రత పై ప్రజలకు కూడా అవగాహన అవసరమని చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహే శ్వర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం చిట్వేలి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యారు. ఇటు మధ్య కురిసిన వర్షం వలన ఎక్కడపడితే అక్కడ నీరు నిలిచి దోమల ఉత్పత్తికి దోహదపడుతున్న ప్రదేశాలను గుర్తించి శుభ్రపరిచారు. డోజర్ యంత్రం సహకారంతో గ్రామపంచాయతీలోని వీధులను మట్టిని తొలగించి బురద నీరును తొలగిం చారు. అనంతరం సిబ్బందితో బ్లీచింగ్ చిన్న పొడిని పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా ముందుకు వెళతామన్నారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా సహకరించాలని ఆయన కోరారు. శీతాకాలంని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఈ కార్యక్రమాలు చేపట్టామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ, పటేల్ జీవితాలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-వేంపల్లి: భారత మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని, భారత మాజీ ఉప ప్రధాని, భారతరత్న, ఉక్కుమనిషి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు, ఉత్తన్న, రమణ, నాగరాజు, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు , రవి, బుల్లెట్ రాజా, బద్రీనాథ్ , రాఘవయ్య, చెన్నకేశవ పాల్గొన్నారు.

పటేల్ జయంతి సందర్భంగా 3కే రన్

విశాలాంధ్ర-బద్వేలు: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప రూరల్ సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో 3 కే రన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గా మిలటరీ అకాడమీకి చెందిన సభ్యులతో పాటు నాగభూషణం, వీరారెడ్డి కళాశాలల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారన్నారు. ఇందులో భాగంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు సంబంధించి పలువురికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. పౌరులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం ఇలాంటి కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇలాంటి ఐక్యతను చాటే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సత్యనారాయణ జయరామిరెడ్డి రూరల్ ఎస్సై శ్రీకాంత్ అర్బన్ రూరల్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపాలిటీలోని మడకలవారిపల్లిలో వెలసియున్న రూపారాం పేట శివానంద స్వామి వారిని బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆయన సతీమణి లీలా కైవల్యారెడ్డితో కలిసి సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారితో పాటు ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కే రంతు, బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి రాచెరువు ఆయాకట్ట చైర్మన్ కొండ్రెడ్డి గంగిరెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: కడప -రాయచోటి రింగ్ రోడ్డులో ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించే అంటూ ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ,సుధాకర్ రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా ఉన్న యువత భారతదేశమని, యువత సన్మార్గంలో పయనించి దేశాభివృద్ధికి పాటుపడి, దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని, జాతీయ సమైక్యతను చాటి చెప్పుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేలు: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారంబద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ పథకాన్ని ఘనంగా ఆవిష్కరించుకోవడం జరిగింది. ఈ పతాక ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలు ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పివి రమణ వృత్తిదారుల సంఘం ఏరియా అధ్యక్షుడు పొంగూరు నాగరాజు హాజరై సంయుక్తంగా కార్మికులకు ఏఐటీయూసీ పోరాటాల చరిత్రను ప్రసంగించారు. అసంఘటిత రంగ హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం ఎప్పుడు అమలు చేస్తారో తేల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరసింహ, నాగేష్, వెంకటరమణ, నాగరాజు, నాగేశం, నాగదాసరి, ఓబులేసు, మల్లికార్జున, శ్రీనివాసరాజు, వెంకటేష్, శ్రీనివాసులు, రవీంద్ర, నాసర్, నాగేంద్ర, సుబ్బు, సురేష్, సురేంద్ర బాబు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 106 వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-బద్వేల్: సెంచరీ ఫ్యాక్టరీలో ఏఐటీయూసీ యూనియన్ను నూతనంగా ఏర్పాటు విశాలాంధ్ర బద్వేలు నియోజకవర్గంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గోపవరం మండలంలోని పి పి కుంట వద్దనున్న ఏబీ బర్ధన్ నగర్ కార్మికులతో కాలనీలో ఏఐటీయూసీ జెండాను ఎగరవేయడం జరిగింది. సెంచరీ ఫ్యాక్టరీ వద్ద సెంచరీ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల తోటి నూతనంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఏఐటీయూసీ106వ వార్షికోత్సవ దినం సందర్భంగా సెంచరీ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం జనరల్ మేనేజర్తో మాట్లాడి అక్కడ ఏఐటియుసి యూనియన్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల ఉద్దేశించి ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ ఏఐటీయూసీ ప్రజా సంఘం ఏర్పడి నేటికీ 106 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారతదేశంలో ఉన్నటువంటి కార్మికులకు కర్షకులకు ఎలాంటి చట్టబద్ధత లేకపోవడం ఉన్న చట్టాలకు తూట్లు పొడిచే విధంగా నరేంద్ర మోడీ సర్కారు వ్యవహరిస్తున్న తీరు చూస్తే చాలా దుర్మార్గమైన చర్య అని ఆవేద వ్యక్తం చేశారు. కార్మికులు వారి కష్టార్జితంతో సంపాదించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి చట్టాలన్నిటిని రద్దు చేసి కార్మికుల కడుపు కొట్టే విధంగా ఉందే తప్ప కార్మికులకు ఎలాంటి చట్టబద్రత లేదని వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వలేదని కార్మికుల తోటి వెట్టి శాకిరి చేయించుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మరియు ఇదే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించి కార్మిక హక్కులను కాలరాశి వారిని బానిసలుగా చేసుకునే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నలిపోగు నాగేశం వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు ఐలమ్మ కాలనీ శాఖ కార్యదర్శి బొడ్డు చిన్న ఏబి బర్ధన్ నగర్ శాఖా కార్యదర్శులు సిద్ధ వెంకటయ్య నాగిపోగు ఓబులేసు కమిటీ సభ్యులు సుబ్బరాయుడు ఓబులమ్మ గురయ్యా శివ వెంకటేశు నరసింహ సుప్రజ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరమ్మ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-వీరబల్లి: దివంగత ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశానికి చేసిన సేవలు ఎనలేనివని ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం ఇందిరమ్మ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సురేంద్రారెడ్డి పండ్లు, రొట్టె, ఓఆరెస్స్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని అన్నారు. పరిపాలనలో ఇందిరమ్మ చూపిన తెగువ దేశ సమగ్రత పట్ల ఆమె చిత్తశుద్ధి అత్యంత ప్రశంసనీయమన్నారు. తలలు పండిన రాజకీయ నాయకుల మధ్య నిలబడి, ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసిన గొప్ప మహిళా నేత ఇందిరమ్మ అని అన్నారు.ఇందిరమ్మ అంటేనే ఇండియా అనే విదంగా జనం హృదయాల్లో చోటు సంపాదించుకున్న భారతీయ వీర వనిత ఇందిరమ్మ అని పేర్కొన్నారు. ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ,అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయ శక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జియావుల్లా, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్దార్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-మైదుకూరు: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరికి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మైదుకూరు డీఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదిన జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మైదుకూరు పోలీసు సిబ్బంది, మేధా కళాశాల విద్యార్థులతో కలిసి రన్ ఫర్ యూనిటీని డీఎస్పి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశన్ని నిర్మించిన మహా నాయకులలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరని, వ్యక్తిగత అభిప్రాయులకన్నా దేశ సమైక్యత స్థిరత్వమే తనకు ముఖ్యమని ఆయన ఆచరణ చూపించారని డీఎస్పి పేర్కొన్నారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు వెన్నుముక లాంటి అఖిల భారత సివిల్ సర్వీస్కు సర్దార్ వల్లభాయ్ పటేల్ రూపకల్పన చేశారని ఆయన తెలిపారు. పటేల్ గొప్ప పరిష్కార కర్త ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రమణారెడ్డి, ఎస్సై చిరంజీవి పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

36జీవో నంబరును ఉపసంహరించుకోవాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల అక్టోబర్ 31 (జనస్వరం): ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 36 ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమే శ్వర్ రెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ గత నెల సెప్టెంబర్ ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 2010 కంటే ముందు ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన వారికి రెండు సంవత్సరాల్లో టెట్ అర్హత పరీక్ష పాస్ అవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో నెంబర్ 36 ద్వారా రాష్ట్రంలోనే సుమారు లక్ష పదివేల మంది ఉపాధ్యాయులకు ఆందోళన కలిగించే రీతిలో ఉత్తర్వులు విడుదల చేశారన్నారు.. ఈ జీవోపై ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని 20 సంవత్సరాలు 25 సంవత్సరాలు 30 సంవత్సరాలు బోధన అనుభవం ముందు టెట్ అర్హత ఏ మాత్రం ఏ పాటిది అని ఆవేదనతో ఇప్పుడు ఒకవైపు పాఠాలు చెబుతూ మరొకవైపు టెట్ పరీక్షకు సన్నద్ధం కావాలంటే ఉపాధ్యాయుడికి ఒక మానసిక ఆందోళనని దీనివల్ల విద్యార్థులు కూడా నష్టం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఎస్ టి యు తదితర సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ వేసి రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ లోని 23వ సెక్షన్ సవరణకు పార్లమెంటులో ప్రయత్నం చేయాలని కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల వ్యతిరేకతను గమనించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తున్నట్లు ప్రకటించారు అయితే ముందుగా మీరు విడుదల చేసిన జీవో నెంబర్ 36 ను రద్దు చేసి ఆ తర్వాత రివ్యూ పిటిషన్ వేసి పార్లమెంటులో ఆర్టిఏ యాక్ట్ లోని 23వ సెక్షన్ సవరణకు చిత్తశుద్ధిగా ప్రయత్నం చేయాలని తద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల మన్ననలు పొందాలని అభిప్రాయపడ్డారు.

సేవాశ్రమం సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు క్రిష్ణ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కడప కలెక్టరేట్ ఆవరణంలోని జిల్లా వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం నందు సహాయ సంచాలకులు క్రిష్ణ కిషోర్ వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డిని అభినందిస్తూ ఉత్తమ ప్రశంస పత్రాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ దీన పరిస్థితుల్లో ఉన్నా ఎంతోమంది అభాగ్యులను అమ్మలా ఆదరిస్తూ.. నాన్నలా పోషిస్తున్న పాపిజెన్ని రామకృష్ణారెడ్డి భావితరాలకు స్ఫూర్తి దాయకం అన్నారు. రామకృష్ణారెడ్డి కి అవార్డు రావడం పట్ల ఆశ్రమం వాసులు, సంస్థ ఆత్మీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

విశాలాంధ్ర-సిద్ధవటం: రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి 11వ పోలీస్ పటాలయం కమాండెంట్ కె ఆనంద రెడ్డి తెలిపారు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బెటాలియన్‌లోని కళ్యాణ మండపము నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు, ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ నవీద్ అహ్మద్ డాక్టర్ రామనాథం డాక్టర్ జయ ప్రకాష్ డాక్టర్ ప్రబంజ ప్రభంజన్ డాక్టర్ శ్రావిక హాజరు అయ్యి వారియొక్క సేవలను అందించారు మెడికల్ క్యాంపు నందు దాదాపు 273 మంది వరకు ఆఫీసర్స్, మెన్ యొక్క కుటుంబ సభ్యులు మరియు బెటాలియన్ చుట్టూ పక్కల గామ ప్రజలకి చిన్నపిల్లకు, వృద్ధులకు, వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలుచేసి ఉచిత మందులు పంపిణి చేసారు అలాగే బ్లడ్ డొనేషన్ కార్యక్రమం జరిగినది పోలీస్ సిబ్బంది 19మంది బ్లడ్ ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డి.ఎస్.పి శ్రీ కె వెంకట రెడ్డి యూనిట్ మెడికల్ ఆఫీసర్ దివ్య రాణి, ఆర్ఐలు ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు సిబ్బంది యూనిట్ హాస్పిటల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరమ్మకు ఘన నివాళి

విశాలాంధ్ర-మైదుకూరు: అలీనోద్యమ నాయకురాలు, భారతరత్న , మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చాపాటి రామ సుధాకర్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

టెట్ అభ్యర్థులకు పరీక్ష ఫీజు రద్దు చేయాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: ఉపాధ్యా య అర్హత పరీక్ష ఏపీటెట్ రాసే అభ్యర్థులకు పరీక్ష ఫీజు రద్దు చేయాలంటూ పోరుమా మిళ్ల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ పేర్కొన్నా రు. తెలుగుదేశం కూటమి ప్రభు త్వం వచ్చి 16 నెలలు కావస్తున్నా నిరుద్యోగులకు ఇవ్వవలసిన నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇవ్వకపోగా ఇప్పుడేమో టెట్ పరీక్ష పేరుతో పరీక్ష ఫీజు వెయ్యి రూపాయ లు రాబట్టడం చాలా అన్యాయం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయినప్పటికీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృ తి 16 నెలలకు కాను 48 వేల రూపాయలు బాకీ పడిందని నిరుద్యోగులైన డీఎస్సీ టెట్ రాసే అభ్యర్థులకు అయినా పరీక్ష ఫీజు రద్దు చేయాలంటూ తెలిపారు. అధిక వర్షాల వలన రాష్ట్రమంతా పంటలు నష్టపోయి రైతు లు ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒక్కొక్క సబ్జెక్టుకువెయ్యి రూపాయలు ఫీజు అంటే నిరుద్యోగులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నాం అన్నారు. నిరుద్యోగులకు చెల్లించవల సిన నిరు ద్యోగ భృతి హామీని ఈ డీఎస్సీ టెట్ పరీక్షల ద్వారా అయినా ఫీజు రద్దు చేయడం ద్వారా నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుందన్నారు డీఎస్సీ టెట్ పరీక్ష ఫీజు వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని తెలిపారు.

సమైక్యతతోనే దేశ భద్రత: సిఐ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు: సమైక్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చునని దేశ భద్రతకు సమైక్యత ఎంతో దోహదపడుతుందని స్థానిక సీఐ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ ఏక్త దివస్ సందర్భంగా రన్ ఫర్ యూనిటీ అనే కార్యక్రమాన్ని ఎస్పీ సత్య విశ్వనాథన్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని దేశ సమైక్యత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒకరిలో సమైక్యత భావం కలగాలని అప్పుడే దేశం పురోగతికి సాధ్యమవుతుందన్నారు. అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సమైక్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సిబ్బందితో సమైక్యత పరుగు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-కడప: ప్రభుత్వ మెడికల్ కళాశాల, కడపలో శుక్రవారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జమున విద్యార్థులతో మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు తమ భవిష్యత్తును సమర్థంగా తీర్చిదిద్దుకోవాలని, సమాజానికి సేవ చేయడమే నిజమైన వైద్యుడి లక్ష్యమని అన్నారు.కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను మరింత ఆకర్షణీయంగా చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెం డెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మరియు డిప్యూటి కలెక్టర్ రంగస్వామి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ సుశీల, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ నాగశ్రీలత, ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

కలిచర్లలో జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలోని కలిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవంను ప్రిన్సిపాల్ ఎన్.అమరేంద్ర కుమార్, ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ యస్.వెంకటనరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఎన్.ఎస్.ఎస్ పి.ఓ యస్.వెంకటనరసయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 సర్దార్ వల్లభ్ పటేల్ జయంతిని జరుపుతారన్నారు. ఈయనను భారత దేశపు ఉక్కు మనిషి అని పేర్కొంటారు. ఈయన రాజ్యాలను భారత దేశంలో విలీనం చేయడంలో కృషి చేయడంలో ప్రధాన పాత్ర ఉంది అని కొనియాడారు. ఈయన హోమ్ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసారన్నారు. కాగా శుక్రవారం కళాశాలలో పరుగు పందెం, నడుచుట, ర్యాలీ, ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ వెంకటనరసయ్య, రవీంద్ర, ముస్తఫా, దావీదు, చిన్న, వినాయక రెడ్డి, అంజి, అనిత, ఆలియా పాల్గొన్నారు.

మాతృ మరణాలపై సమీక్ష..

విశాలాంధ్ర-కడప: ఆరోగ్యశాఖ కార్యాలయం నందు మాతృమరణా లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది. ఈ సమావేశంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ ఉమా మహేశ్వర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి హైరిస్క్ గర్భవతులను సకాలంలో గుర్తించి వారిని తరచూ స్త్రీవాది నిపుణులకు చూపించాలని, ఒకవేళ సమస్య ఉంటే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చేర్పించాలని చెప్పారు. గర్భవతి అయినది మొదలు మంచి పోషక విలువలు కలిగిన ఆహారము తీసుకోవాలని, రోజుకు ఎనిమిది గంటలు నిద్రపోవాలని, ప్రతి గర్భవతిని సాధారణ కాన్పు కోసం సిద్ధం చేయాలని, సాధ్యమైనంత వరకు సిజేరియన్ ఆపరేషన్ జరగకుండా చూడాలని తెలిపారు. ప్రతి నెల గర్భవతికి పి.ఎం.ఎస్.ఎం.ఏ. ప్రోగ్రాంలో రక్త పరీక్షలు, స్కానింగ్ చేయించాలని డాక్టర్ లక్ష్మీ సుశీల స్త్రీ వ్యాధి నిపుణులు సూసించారు. సమావేశంలో డి.సి.హెచ్.స్ డాక్టర్ హిమదేవి, జనరల్ మెడిసిన్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, యూ.పి.హెచ్.సి. డాక్టర్ శాంతి కుమార్, ప్రైవేటు హాస్పిటల్ స్త్రీ వ్యాధి నిపుణులు, డి.పి.హెచ్.ఎన్.ఓ. ఇంచార్జి శాంతిలత, 108 బి. సుబ్రమణ్యం, సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్: కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ సంఘం అని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి కొనియాడారు. కడప నగరంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కడప నగరంలో ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో 14 సెంటర్లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. కడప పాత మున్సిపల్ ఆఫీసులో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. పాత రిమ్స్ ఆటో స్టాండ్ దగ్గర ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, కేక్ కటింగ్ చేసి కార్మికులతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి. మాట్లాడుతూ అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మన భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం అని అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కన్నా ముందే నినదించి సంఘం కార్మిక హక్కుల కొరకు జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను అమల్లో ఉన్న చట్టాలను ఎన్నిటినో సాధించిందన్నారు. ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగరంలో జెండా ఆవిష్కరణ చేసే నాయకులు రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ దగ్గర: ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి బాదుల్లా. పాప వన్ టౌన్ కే ఎస్ ఆర్ ఎమ్ ఆటో స్టాండ్ దగ్గర: కామ్రేడ్ ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె. మద్దిలేటి ఆర్టీసీ వర్క్ షాప్ దగ్గర: కామ్రేడ్. అంకిరెడ్డి. ఏపీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎలక్ట్రికల్ ఆఫీస్ దగ్గర: కామ్రేడ్ రామలింగారెడ్డి. ఏపీ ఎలక్ట్రిసిటీ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర కార్యదర్శి ఓల్డ్ రీమ్స్ ఆటో స్టాండ్ దగ్గర: కామ్రేడ్.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి బిల్డప్ ఆటో స్టాండ్ దగ్గర: కామ్రేడ్.ఏఐటీయూసీ కడప జిల్లా డిప్యూటీ సెక్రెటరీ కేసి బాధుల్లా, వినాయక నగర్ సర్కిల్ ఆటో స్టాండ్ దగ్గర: కామ్రేడ్.ఉద్దె.మద్దిలేటి. ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి. పాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర: కామ్రేడ్ గాలి చంద్ర.సిపిఐ జిల్లా కార్యదర్శి. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఏపీ ఎంప్లాయిస్ యూనియన్: కామ్రేడ్ కేకే కుమార్ .మూర్తి. ఏపీ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా నాయకులు చెన్నూర్ బస్ స్టాండ్ ఆటో స్టాండ్: కామ్రేడ్ నాగిరెడ్డి. ఏఐటీయూసీ కడప నగర ఉపాధ్యక్షుడు రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ దగ్గర: కామ్రేడ్ ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి, సివిల్ సప్లై హమాలి యూనియన్ మార్కెట్ యార్డ్ దగ్గర: కామ్రేడ్ ఉద్దె. మద్దిలేటి ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి, ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎర్రముక్కపల్లి: కామ్రేడ్. ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు జి.వేణుగోపాల్. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. ఏఐటీయూసీ నగర నాయకులు. నాగిరెడ్డి, శంకర్ నాయక్, మల్లికార్జున, పుల్లయ్య, ఏ.నారాయణ, తారక రామారావు, నరసింహులు, రమణ, శాంతమ్మ, నారాయణ, రామాంజనేయులు, శ్రీనివాసులు, నారాయణ,భాస్కర్ రెడ్డి, నరసింహులు, రెడ్డయ్య, రమణ, చంద్ర కార్మికులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-సింహాద్రిపురం: ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు కొనసాగిద్దామని సింహాద్రిపురం ఎస్సై రవిశంకర్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక బుడ్డయ్యపాలెం నుంచి పోలీస్ స్టేషన్ వరకు కడప జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంను నిర్వహించమన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత దివాస్క జరుపుకోవాలని 2014 అక్టోబర్ 24న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది అన్నారు స్వాతంత్ర భారతదేశానికి మొదటి ఉప ప్రధాని హోం శాఖ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉన్నారు. భారతదేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు అనగానే మన గుర్తొచ్చేది దృఢమైన సంకల్పం అంచల నాయకత్వం దేశ ఐక్యతకు ప్రాణం ఆర్పించిన వ్యక్తిత్వం 1875 అక్టోబర్ 31న గుజాతిలోని నాడీ యార్ గ్రామంలో జన్మించిన ఆయన న్యాయవృత్తిని చేపట్టిన దేశ స్వతంత్ర పోరాటమే తన జీవిత ధ్యేయంగా మలుచుకున్నారు. భారత రాజ్యాంగ రచనకు ఏర్పడిన భారత రాజ్యాంగ సభలో సీనియర్ సభ్యుడిగా వాళ్లపై పటేల్ మంచి సహకారాన్ని అందించారన్నారు అంబేద్కర్‌ని డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా నియమించడంలో ముఖ్యపాత్ర పోషించాడు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కడప అర్బన్ పరిధిలో ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర-కడప: కడప అర్బన్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రజల్లో అవగాహన పెంపు ఈ రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. నాగరాజు కడప పట్టణంలోని అశోక్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన "ఫ్రై డే డ్రై డే" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. నాగరాజు ప్రజలకు ఋతుకాల వ్యాధులు (సీజనల్ వ్యాధులు), ముఖ్యంగా డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ "ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజల ఇళ్లలో, వీధుల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, దోమల పెంపకం నిలయాలను తొలగించడం చాలా అవసరం. ప్రజల సహకారం ఉంటేనే దోమల వ్యాప్తి మరియు ఋతుకాల వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమని పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా అధికారులు అశోక్‌నగర్ పరిసర ప్రాంతాల్లో దోమల పెంపకం కేంద్రాలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ వెంకటరెడ్డి, ఎపిడెమాలజిస్టు ఖాజా మొహియుద్దీన్, మెడికల్ ఆఫీసర్ డా. అనూష, సబ్ యూనిట్ ఆఫీసర్ లక్ష్మయ్య, సూపర్వైజర్ మహబూబ్ బాషా, హెల్త్ అసిస్టెంట్ మోతీలాల్ నాయక్, శానిటేషన్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ పీలేరు నియోజక వర్గ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఏఐటీయూసీ ముంబాయి నగరంలో ఏర్పాటు అయిందని తెలిపారు నాటి నుండి నేటి కార్మిక సమస్యలపై పోరాటాలు సాగిస్తూ 44 చట్టాల రూపశిల్పి ఏఐటీయూసీ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా కార్మికోద్యమాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనాలు కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తున్నారని ఆరోపించారు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి, పనిగంటలు పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆయాల సంఘం జిల్లా కార్యదర్శి యశోదమ్మ, వెంకటరత్నమ్మ, లలిత, నూర్జహాన్, ధర్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 36ను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 36ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాషా సంగమేశ్వర్ రెడ్డి కోరారు.స్థానిక వి.వి.ఆర్ ఎస్.టి.యు భవన్ నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత నెల సెప్టెంబర్ ఒకటో తారీఖున సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు 2010 కంటే ముందు ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన వారికి రెండు సంవత్సరాల్లో టెట్ అర్హత పరీక్ష పాస్ అవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో నెంబర్ 36 ద్వారా రాష్ట్రంలోనే సుమారు లక్ష పదివేల మంది ఉపాధ్యాయులకు ఆందోళన కలిగించే రీతిలో ఉత్తర్వులు విడుదల చేశారు. 20 సంవత్సరాలు 25 సంవత్సరాలు 30 సంవత్సరాలు బోధన అనుభవం ముందు టెట్ అర్హత ఏ మాత్రం ఏ పాటిది అని ఆవేదనతో ఇప్పుడు ఒకవైపు పాఠాలు చెబుతూ మరొకవైపు టెట్ పరీక్షకు సన్నద్ధం కావాలంటే ఉపాధ్యాయుడికి ఒక మానసిక ఆందోళనని దీనివల్ల విద్యార్థులు కూడా నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల వ్యతిరేకతను గమనించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేస్తున్నట్లు ప్రకటించారు అయితే ముందుగా మీరు విడుదల చేసిన జీవో నెంబర్ 36ను రద్దు చేసి ఆ తర్వాత రివ్యూ పిటిషన్ వేసి పార్లమెంటులో ఆర్టిఏ యాక్ట్‌లోని 23వ సెక్షన్ సవరణకు చిత్తశుద్ధిగా ప్రయత్నం చేయాలని కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగంగారెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: అమీన్ పీర్ రోడ్డు ఎకే కళ్యాణ మండపం పక్కన మరియు ట్రంక్ రోడ్ లో హబిబియ మసీదు దగ్గర రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి 34వ డివిజన్ ఇంచార్జ్ అలీ అక్బర్ ఆధ్వర్యంలో, రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి 33వ డివిజన్ ఇంచార్జ్ షేక్ గౌస్ (చాక్లెట్) ఆధ్వర్యంలో చిలకల బావి దగ్గర ఉన్న బుర్హానుద్దీన్ మసీదు మరియు ట్రంక్ రోడ్డు పక్కన ఉన్న ట్రంక్ రోడ్డు పక్కన ఉన్న అబ్దుల్ సత్తార్ మసీదు పక్కన, హ్యాట్రిక్ కార్పొరేట్ల షేక్ షంషీర్ ఆధ్వర్యంలో నకాష్‌లో ఉన్న కీసర్ మసీదు దగ్గర కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నార్త్ జోన్ కడప మండల అధ్యక్షుడు ఇలియాస్ బి.హెచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇలియాస్, అలీ అక్బర్, షేక్ గౌస్, షంషీర్ మాట్లాడుతూ సంపద సృష్టిస్తాను అని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ముందుగా ఆరోగ్యశ్రీ పథకాన్ని మంగళం పాడించారన్నారు. కొద్ది రోజులు పోతే పేదలకు ఉచితంగా వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రిలు అన్ని అమ్మేసిన కూడా ఆశ్చర్య పోవాల్సింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల సుభాన్ భాష, సౌత్ జోన్ కమిటీ ఉపాధ్యక్షులు మహ్మద్ గౌస్ (బాబు) ప్రధాన కార్యదర్శి పవర్ అల్తాఫ్. 33వ డివిజన్ పరిశీలకులు సలీం సాయబ్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివ, 34 వ డివిజన్ కార్యకర్తలు కరీముల్లా, ప్రధాన కార్యదర్శి పవర్ అల్తాఫ్. 33 వ డివిజన్ పరిశీలకులు సలీం సాయబ్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివ, 34వ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని 19వ డివిజన్ ఎర్రముక్కపల్లి చౌడేశ్వరి దేవి గుడి వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష, సౌత్ జోన్ మండల అధ్యక్షుడు ఐస్ క్రీం రవి, సౌత్ జోన్ అబ్జర్వర్ దాసరి శివప్రసాద్, 19వ డివిజన్ కార్పొరేటర్ శిరీష లక్ష్మయ్యలు పాల్గొని మాట్లాడుతూ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర నాయకులు పోల్ దాస్ కృష్ణమూర్తి, సుధాకర్, కార్పొరేటర్ సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి మునిశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు అబ్జర్వర్ టిపి.వెంకట్ సుబ్బమ్మ, భాస్కర్ రావు, మాజీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, నాయకులు రమణ యాదవ్, డాక్టర్ చంద్రమౌళి, షంషీర్, రహీం, అర్జున్ రావు, మురళి, నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని క్లాప్ ఆటో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పర్యటనలో భాగంగా. నార్త్ జోన్ ఈస్ట్ జోన్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాప్ ఆటోలు ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను చెత్తను సేకరించే విధంగా సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ సెక్రటరీలు చర్యలు తీసుకోవాలని తెలిపా అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ సెక్రటరీలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌జిసి జిల్లా కోఆర్డినేటర్‌గా విజయ ప్రసాద్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నేషనల్ గ్రీస్ కార్ప్స్ కడప జిల్లా కోఆర్డినేటర్ గా బి. ఏ. విజయ ప్రసాద్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీస్ శుక్ర వారం నియామక పత్రాన్ని అందజేశారు. డిఇఓ షేక్ షంశుద్దీన్ మాట్లాడుతూ పాఠశాలలో నేషనల్ గ్రీస్ కార్ప్ కార్యక్రమాలను విస్తృత పరచడం ద్వారా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మీద అవగాహన పెంపొందించాలని సూచించారు. విజయ ప్రసాద్ మాట్లాడుతూ తనను నేషనల్ గ్రీస్ కార్ప్ జిల్లా కోఆర్డినేటర్ గా నియమించిన డీఈఓ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈవో కార్యాలయ ఎడి రామకృష్ణ, ఎంజిసి మాజీ జిల్లా కోఆర్డినేటర్ టీవీ రమణయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్, సైన్స్ మ్యూజియం క్యూరేటర్ రెహమాన్, మాజీ జిల్లా సైన్స్ అధికారి నిత్యానంద రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు గంగాధర్, కృష్ణ కిషోర్, బాలాజీ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికులను, సంస్థలను విలీనం చేయాలి

ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్న శివయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల: దేశంలో కార్మికులు ఉద్యోగులు హక్కుల కోసం సంక్షేమం కోసం ఉద్యోగ భద్రత కోసం ఏఐటీయూసీ 105 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేస్తుందని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య తెలిపారు. శుక్రవారం ఆర్ టిపిపి ఏఐటీయూసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాక మునుపు స్థానికంగా విడివిడిగా ఉన్న కార్మిక సంఘాలన్నింటినీ కలిపి అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఏఐటియుసిగా ముంబై నగరంలో ఆవిర్భవించింది అన్నారు స్వాతంత్రం కోసం, కార్మిక హక్కుల కోసం పోరాటాన్ని నడిపిందన్నారు. స్వాతంత్రం అనంతరం కార్మికుల పనిగంటలు, పని దినాలు, హక్కులు సంక్షేమం భద్రత కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా కార్మిక చట్టాలు వచ్చాయన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం వచ్చినప్పటినుండి కార్మిక హక్కులు కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేస్తూ ప్రైవేటు సంస్థల కు అనుకూలంగా చట్టాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమలు అన్నింటిని ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తుందని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటియుసి కట్టుబడి గట్టిగా పోరాటం చేస్తుందన్నారు. కనీస వేతనము సమాన పనికి సమాన వేతనము ఇవ్వాలని సుప్రీంకోర్టులు చట్టాలు ఉన్నప్పటికీ కనీస వేతనము సమాన పనికి సమాన వేతనము అమలు చేయకుండా కార్మికుల శ్రమదోపిడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఏం గంగాధర్, ప్రాంతీయ అధ్యక్ష కార్యదర్శులు నూర్ భాషా కే ఓబులేసు, సుబ్బరాయుడు బాలసుబ్బయ్య, ఒప్పంద కార్మికుల విభాగం నాయకులు ఎన్. రాము, సాంబశివారెడ్డి దస్తగిరి శివన్న వి.గంగా సురేష్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంటలో..

ఏఐటియుసి ఆవిర్భావ వేడుక పారిశ్రామిక కేంద్రమైన ఎర్రగుంట్లలో కూడా ఘనంగా జరిగాయి. ఈ ప్రాంతంలోని సిమెంట్ పరిశ్రమలు, నాపరాల గనులు, పరిశ్రమల్లోని కార్మికులు, భవన నిర్మాణ రంగ, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, ఆశ, అంగన్వాడి వర్కర్లు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్లలోని పలు ప్రాంతాలలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం వి సుబ్బారెడ్డి, చాంద్ బాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కేక్ కట్ చేసి హమాలి కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కేసీ. బాదుల్లా మాట్లాడుతూ 1920 అక్టోబరు 31న ముంబైలో లాలాలజపతిరాయ్ బిన్ రాయ్ సమక్షంలో యూనియన్ స్థాపించబడినట్టు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చేవరకు బ్రిటీష్ పాలకుల హయాంలో కార్మికుల హక్కుల కోసం పోరాడిన ఏఐటీయూసీ, పేమెంట్ యాక్టు, ప్రమాదబీమా యాక్టు, ట్రేడ్ యూనియన్ యాక్టు, మినిమం వేజ్ యాక్టు, ఐడీ యాక్టు వంటి 18 చట్టాలను సాధించినట్టు తెలిపారు. స్వాతంత్ర అనంతరం 26 చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ పాత్ర ఉన్నట్టు తెలిపారు. కార్మికులను, ఉద్యోగులను బానిసలుగా చేసేందుకు లేబర్ కోడ్‌లు తెచ్చారని విమర్శించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే గూడ్స్ షెడ్ హమాలి యూనియన్ నాయకులు ఎస్ మహబూబ్ బాషా పాల్ చిన్న ఓబులేసు, నాగేంద్ర, గంగయ్య, సూరి, సుబ్బారాం, రంగా మల్లిలు పాల్గొన్నారు.

పీలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పీలేరు పట్టణంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నిన్నటి దినం నుంచి రిలే నిరాహార దీక్ష చేపట్టారు.. దీనికి మద్దతుగా నేడు ముస్లిం మైనార్టీ నాయకులు, వైయస్ఆర్సీపీ విద్యార్థి విభాగం, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం సంఘీభావం తెలిపి పీలేరు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్, షౌకత్ అలీ, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర చక్రధర్, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత తేజ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం.. జిల్లాల పునర్విభజనను చేపట్టారో అదే పరిపాలన సౌలభ్యం కోసం డివిజన్ కేంద్రాల ఏర్పాటు కూడా చేయాలని కూటమి ప్రభుత్వానికి తెలియజేశారు. పీలేరు మండలానికి మదనపల్లి డివిజన్ కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరం ఉందని... గతంలో కూడా ఈ ఇబ్బందిని ఈ మండల ప్రజలు అనుభవించారని... ఇప్పుడు రాయచోటి డివిజన్ కేంద్రం 60 కిలోమీటర్లు దూరం ఉందని అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిచేసే క్రమంలో.. కూటమి ప్రభుత్వం మా మనోభావాలను సౌకర్యాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ నడిమి కంద్రిక సుధాకర్, ముస్లిం మత పెద్దలు, ఎండీపీఎస్ రాష్ట్ర నాయకులు ముల్లంగి చంద్రయ్య, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహారాష్ట్ర నాయకులు తుమ్మల ధరణి కుమార్, మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుర్రం నారాయణ, చీకటిపల్లి రామాంజులు, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఎద్దుల మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, డీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు బద్దే భాను ప్రకాష్, వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు మాలతోటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

విశాలాంధ్ర-కడప రూరల్: కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం సువర్ణాక్షరాల చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటియుసి అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ కొనియాడారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని ఎర్ర ముక్కపల్లి సర్కిల్ నందు 106 సంవత్సరాల ఏఐటియుసి జెండాను గుంటి వేణుగోపాల్ ఆవిష్కరించడం జరిగినది. అనంతరం ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి. శాంతమ్మ, కోశాధికారి సి. అమ్ములు, ఉపాధ్యక్షులు టి. అనసూయ, వరలక్ష్మి, కొండమ్మ కేక్ కట్‌చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 106వ ఆవిర్భావ దినోత్సవం కార్మికుల హక్కుల పరిరక్షణకు జరిగే పోరాటాలకు వేదికగా రాబోయే కాలంలో కార్మికుల సమస్యల పైన నిరంతర పోరాటం చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక లోకం నిర్ణయించడం జరిగిందన్నారు. ఏపీ ఆశా వర్కర్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, అనిత, డోరతి, హేమ, అనసూయ, రేణుక, సునీత, చౌడేశ్వరి, నారాయణమ్మ, బిబిజాన్ పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మ్యూనిస్టుల పోరాటాల వల్లే రాయలసీమలో ప్రాజెక్టులు పురుడు పోసుకున్నాయి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్: టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి విలేకరుల సమావేశంలో గురువారం ఒక విలేకరి మాట్లాడుతూ ఈనెల 26న ఆలోచనపరుల వేదిక నాయకులు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తిగా కాకుండానే పోలవరం బనకచర్ల ఎత్తిపోతల పథకం పేరుతో రెండు లక్షల కోట్ల అదనపు భారాన్ని రాయలసీమ రైతాంగంపై మోపుతున్నారు అన్న అభియోగాన్ని ప్రస్తావన చేయగా అందుకు శ్రీనివాసులు రెడ్డి స్పందిస్తూ పంట కాలువల కంటే ప్రధాన కాలువ ముఖ్యం అంటూ కాలం చెల్లిన విధానాలను పట్టుకు వేలాడే కమ్యూనిస్టులు అంటూ, నీటి కోసం ఏడు దశాబ్దాలుగా యుద్ధం చేస్తున్న ఎవరూ పట్టించుకోవడంలేదని చెప్పడం శ్రీనివాసులు రెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాయలసీమలో నిర్మాణంలో ఉన్న గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగా ప్రాజెక్టుల్లో అంతర్భాగమైన గండికోట, చిత్రావతి, పైడిపాలెం, మైలవరం, వామికొండా, సర్వరాయ సాగర్ బ్రహ్మం సాగర్, ఎస్ ఆర్ 1,2 లలో 70 టీఎంసీల కు పైగా నీళ్లు నిలువ ఉన్నాయన్నారు. పంట కాలవల నిర్మాణం నిధుల లేమితనంతో నిర్మాణం పూర్తికాక అదనంగా ఒక్క ఎకరాయకట్టు అభివృద్ధి జరగలేదన్నారు. గాలేరు నగరి రెండో దశ పనులు వివిఎన్ పల్లి నుండి కడప రాజంపేట కోడూరు మీదుగా నగరి వరకు ప్రధాన కాలువ పనులు పూర్తి కావాల్సి ఉండగా అటవీ అనుమతులు లేక అర్ధాంతరంగా పనులు ఆగిపోయి ఇదివరకే వందల కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి నిరుపయోగంగా మిగిలి పోయిందన్నారు. రెండో దశ పనులు పూర్తికి కేవలం 4500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే కడప, చిత్తూరు నెల్లూరు జిల్లాలో 2,60,000 ఎకరాల రాయకట్టుకు సాగునీరు, 10 లక్షల మందికి త్రాగునీరు అందించడానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తున్న పాలక ప్రభుత్వం కడప నుండి రేణిగుంటకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి అటవీ అనుమతులు సంపాదించడం డబల్ ఇంజన్ సర్కార్ గాలేరు నగరి కెనాల్ నిర్మాణానికి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పుట్టకముందే కమ్యూనిస్టు పార్టీ కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లించాలని విరోచితమైన పోరాటాల నిర్వహించిందన్నారు పోరాటాల ఫలితంగానే గాలేరు నగరి హంద్రీనీవా తెలుగు గంగ వెలుగొండ ప్రాజెక్టుల నిర్మాణానికి పాలక ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో 3కె రన్

విశాలాంధ్ర-కొండాపురం: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కొండా పురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజా, సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో 3కె రన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం స్థానిక వివేకానంద పాఠశాల నుండి మెయిన్ రోడ్ మీదుగా నిర్వహించారు, ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని దేశం అత్యంత క్లిష్ట సమయంలో, విభజన పరిస్థితులలో దేశ సమైక్యత కోసం దృఢంగా నిలబడి, ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేసి దేశ చరిత్రలో ఉక్కు మనిషిగా పిలవబడ్డారని వివరించారు. అదేవిదంగా ఉదయం లేవగానే వాకింగ్, జాగింగ్ చేయడం వల్ల ఆరోగ్యం బాగుటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద, శివసాయి స్కూల్ విద్యార్థులు, కరస్పాండెంట్ లు లింగేశ్వర రెడ్డి, సాంబ శివయ్య యాదవ్, కిషోర్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొండాపురం:ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ఏఐటీ యూసీ స్థూపం వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలుస్తూ కార్మికుల మధ్యలో ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమని సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు సుబ్బారావు, సుదర్శన్ రెడ్డి, జయంతు, ఖాదర్ బాష, తారాదేవి, వరలక్ష్మి, జయమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నేషనల్ యూనిటీ డే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల (అటానమస్) ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ యూనిటీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు యూనిటీ డే ఫార్మేషన్ లో కూర్చుని ఈ డే ను గుర్తు చేసుకుంటూ మనమందరం ఐక్యతగా ఉండాలని ఈ ప్రదర్శన రూపంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం మాజీ హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున అనగా అక్టోబర్ 31న జరుపుకోవడం జరుగుతుందన్నారు. కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ ఒక్కరు చేయలేని పని ఒక్కటై చేయొచ్చు కావున ఐకమత్యమే మహాబలం ఐకమత్యాన్ని ఈ యూనిటీ డే సందర్భంగా గుర్తు చేసుకోవడం దాన్ని ఆచరణలో పెట్టడం మనకు చాలా అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పృథ్వి నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శారదా భవాని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మౌనయ్య, ఆచారి, ఎన్సీసీ ఇన్స్ట్రక్టర్ దావీద్, సలీం, నరసింహవిద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అదిత్యలో జాతీయ ఐక్యతా దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె:ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల, మదనపల్లె %-% నేషనల్ యూనిటీ డే (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను అక్టోబర్ 31న కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. ఎస్. రామలింగా రెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశం ఐక్యత, సఖ్యత మరియు జాతీయ సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన విద్యార్థులను ఆత్మనిర్భర్ భారత్ భావనను ఆచరణలోకి తీసుకురావాలని, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా. పి. రాయుడు మాట్లాడుతూ, సరదార్ వల్లభభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన ఐక్యతా మార్గం యువతకు ప్రేరణగా నిలవాలని అన్నారు. హ్యూమానిటీస్, సైన్సెస్ విభాగాధిపతి డా.టి. అమరనాథ్ రెడ్డి గారు విద్యార్థులలో దేశభక్తి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే దిశగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ముందుండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ వై. అరుణ్ కుమార్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కె. ఈశ్వర రెడ్డి ఐక్యతా ప్రతిజ్ఞ ను చదివించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి "యూనిటీ రన్" నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఐక్యత, స్నేహభావం, దేశభక్తి మరియు స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం ఆత్మనిర్భర్ భారత్ సందేశాన్ని ప్రజల్లోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు, పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-పొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో కమిషనర్ ఆదేశాల మేరకు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శానిటరీ ఇన్స్ స్పెక్టర్ నూర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం దోమల నివారణ కోసం ఫాగింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రధాన కాలువల్లో దోమల నివారణకు వేస్ట్ ఆయిల్, గంబుషియా చేపలను వదులుతున్నట్లు తెలిపారు. అలాగే తన పరిధిలో పారిశుధ్యం, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 1%ా%6వ ఆవిర్భావ దినోత్సవం ప్రొద్దుటూరు పట్టణ%శీ%లో ఘనంగా నిర్వహించారు. స్థానిక విద్యుత్ సౌధ నందు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, మున్సిపల్ కార్యాలయం వద్ద మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామయ్య, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు వై.హరి, పుట్టపర్తి సర్కిల్లో ఏఐటీయూసీ నేత ధనిరెడ్డి శివారెడ్డి, సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గురువయ్యలు ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దేశంలోని అన్ని వర్గాల కార్మిక వర్గం స్వాతంత్రోద్యమంలోకి రావాలనే స్ఫూర్తిని నింపుతూ నాటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లాలా లజపతిరాయ్ ,ఎస్ఏ డాంగేలు ఏఐటీయూసీ స్థాపించారన్నారు. నాటి నుండి నేటి వరకు సుదీర్ఘ పోరాటం కలిగిన ఏకైక భారత తొట్ట తొలి కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నేతలు నరసింహ, యోసోబు, సోముల శ్రీనివాసులు రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, మచ్చ శ్రీనివాసులు, ఎల్లయ్య, మధు, గురుమూర్తి, రవి, రావుల జ్యోతి, రమీజా తదితరులు పాల్గొన్నారు.

ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంపు తెలుగు రాష్ట్రాలకు మరణ శాసనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆల్మట్టి ఆనకట్టగా పిలువబడే లాల్ బహదూర్ శాస్త్రి ఆనకట్ట ఎత్తును పెంచే ప్రతిపాదనలను నిలుపుదల చేయవలసినదిగా కోరుతూ కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ద రామయ్యకు రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి అభ్యర్ధన పంపారు. రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాప అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంపును నిలుపుదల చేయుటకు అవసరమైన తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ మహారాష్ట్ర రాష్ట్రానికి 560 టి.యస్.సి.లు, కర్నాటక రాష్ట్రానికి 700 టి.యం.సి.లు, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 800 టి.యం.సి.ల నీటిని వాడుకునే విధంగా తీర్పును యిచ్చిందని తెలిపారు. మా అభ్యర్ధనను పరిగణనలోకి తీసుకొని ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచే ప్రతిపాదనలను నిలిపివేయాలని, ఆలా చేయనిచో ప్రజల కోసం నేను ప్రాణ త్యాగానికి కూడా వెనుకాడనని మనవి చేశారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-మదనపల్లె: విధి నిర్వహణలోతమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అమరులైన పోలీస్ అమరవీరులకు నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మదనపల్లి పట్టణంలో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ మహేంద్ర గారి యొక్క ఆధ్వర్యంలో మిషన్ కాంపౌండ్ నుండి బెంగళూరు బస్టాండ్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచే యకుండా అసాంఘిక శక్తులను ఎదుర్కొంటూ అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని వారి స్ఫూర్తితో సమర్థ వంతంగా విధులు నిర్వర్తిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ ర్యాలీలోమదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్ఐలు సిబ్బంది మహిళా పోలీసులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

మిట్స్‌లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

విశాలాంధ్ర-మదనపల్లె:మదనపల్లి సమీపంలోని (మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు రాష్టియా ఎక్తదివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనివర్సిటీ లోని యెన్.ఎస్.ఎస్ విభాగము వారు యూనిటీ మార్చ్, యూనిటీ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. రామనాథన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రామనాథన్ మాట్లాడుతూ భారత దేశ ప్రజల మధ్య ఐక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు, త్యాగం, యువతకు ఆయన ఇచ్చిన సందేశం, స్ఫూర్తిదాయకమని అన్నారు.

అన్నమయ్య జిల్లా డీసీఈబి సెక్రటరీగా తాటిపర్తి గంగాధరం

విశాలాంధ్ర- పీలేరు: అన్నమయ్య జిల్లా ఉమ్మడి పరీక్ష విభాగం డీసీఈబి సెక్రటరీగా తాటిపర్తి గంగాధరంను నియమిస్తూ జిల్లా విద్యా శాఖాధికారి సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం తాటిపర్తి గంగాధరంపీలేరు మండలం జంగంపల్లి,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలనందు పధానోపాధ్యాయులుగా,ప్రధానోపాద్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అయన మంట్లాడుతూ డీసీఈబి సెక్రటరీగా నియమిం చినందుకు జిల్లా విద్యాశాఖాదికారి కి ధన్యవాదములు తెలియజేశారు. తనకుఅప్పగించిన పరీక్షల నిర్వహణ) కు సంబందించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా విధులు సమర్థ వంతంగా నిర్వహిస్తూ పాఠశాల విద్యాభివృద్ధికి పాటుపడతానన్నారు.

అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారతీయ ప్రజాసేవ పార్టీ జిల్లా అధ్యక్షులుగా రాయపాటి మాబు, ఉపాధ్యక్షులుగా సంజీవరెడ్డిని నియమించినట్లు భారతీయ ప్రజాసేవ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.వి రమణా రెడ్డి తెలిపారు. సమాజంలో నెలకొన్న సమస్యల పట్ల ప్రజల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మమ్మల్ని నియమించినందుకు ప్రజాసేవ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.వి రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

యాక్షన్ టెసా భారతదేశ నెం.1 ప్యానెల్ పరిశ్రమ సంస్థ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేషనల్ కార్పెంటర్స్ దినోత్సవ పర్వదినాన్ని ప్రొద్దుటూరు పట్టణంలోని ఎస్.కె గ్రాండ్ హెూటల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా "టెసా సలాం" అనే నినాదాన్ని కార్పెంటర్స్ కి అంకితం చేయాలని మరియు ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా ప్రతి నెల కార్పెంటర్స్ సమావేశాలని నిర్వహించాలని సంస్థ నిర్ణయించింది. ఈ సమావేశానికి యాక్షన్ టెసా సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వై.జనార్ధన రెడ్డి పాల్గొన్నారు. 'టెసా సలాం' అనే నినాదంతో కార్పెంటర్లను గౌరవించడానికి కంపెనీ చేపట్టిన అభూతపూర్వమైన ఉపక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ టెసా కంపెనీ అధికారిక పంపిణీదారులు రాయల్ టింబర్ డిపో ప్లైవుడ్ ప్రొప్రయిటర్ ఎస్.కరీముల్లా, కార్పెంటర్ సమాజంలోని ప్రముఖులు మరియు సంస్థ స్థానిక మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దేవులపల్లి హరిప్రసాద్ రెడ్డి,యాక్షన్ టెసా ఎండి అజయ్ అగర్వాల్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బి కొత్తకోట : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని,శుక్రవారం స్థానిక పిటియం రోడ్‌లో జెండా దిమ్మె వద్ద మరియు బెంగళూరు రోడ్డు నందుగల పెయింటర్స్ కాలనీలో ఏఐటియుసి బీ.కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లిసీనియర్ కార్మిక నాయకులు ఎస్. బషీర్ ఖాన్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి జీ.రఘునాథ్,హెచ్.షమీవుల్లా లు,హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.అష్రఫ్అలీ,జీ.నారాయణస్వామి,ే స.రామాంజులు, ఎం.గంగులప్ప,దుమ్ము.బాబు,హబీబ్,రామచంద్ర లు,లైట్ మోటార్ వెహికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే.సురేంద్ర రెడ్డి ఎస్.హారున్,పి.లక్ష్మణ్ రెడ్డి,వి.రమణ లు, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.ఆజాద్,వి.రాము, తాపీ మేస్త్రి యూనియన్ నాయకులు టి.ప్రసాద్,%ఎ%. మంజునాథ్,మున్సిపల్ వర్కర్స్ నాయకులు శ్రీని వాసులు,పెయింటర్స్ యూనియన్ నాయకులు కె.ఆంజనేయులు,నాగరాజు,చిరువ్యాపారుల(హాకర్స్) సంఘం నాయకులు పి.మంజునాథ్,నరసింహులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.నారాయణ స్వామి,లక్షుమన్న లులి మరియు అదిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం మనోధైర్యమే విజయానికి పునాదులు

- ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: విద్యార్థిని విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అప్పుడే చదువు నేర్పిన గురువులకు, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చిన వారవుతారని రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే పేర్కొన్నారు. సాయి డిగ్రీ కళాశాలలో యాజమాన్యం అద్వర్యంలో జరిగిన ఫ్రెషర్, ఫేర్ వెల్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలన్నారు. లక్ష్యమే ధ్యేయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కొంత మంది విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారు అది మంచి పద్దతి కాదన్నారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలనే తపన ఉండాలన్నారు. పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. విద్యార్దులు ర్యాగింగ్‌కు స్వస్తి పలికి స్నేహిత భావంగా మెలగాలని కోరారు.క్రమ శిక్షణ, విద్యాబుద్ధులు నేర్పి తమ ఉన్నత స్థాయికి చేర్చడంలో గురువులది కీలక పాత్ర అన్నారు. ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డిగ్రీ విద్య పునాది వంటిదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాదించటంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఫేర్ వెల్ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ముఖ్య అతిథులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. ఫ్రెషర్ మరియు ఫేర్ వెల్ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య పండగ వాతావరణంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ కె.హేమసుందరరావు, డైరెక్టర్లు కె చంగల్ రాజు, ఎస్ఎన్ శ్రీనివాసులు, పి శ్రీనివాసులు, కళాశాల సిబ్బంది అడపాల శివకుమార్, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో కోటి సంతకాల సేకరణలో భాగంగా కూటమి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక లాంటిదని, ఈ కోటి సంతకాల సేకరణకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. 27వ వార్డులోని నగరి గుట్టలోని శ్రీరామ దేవాలయం నందు కార్యక్రమం జరిగింది. గతంలో పనిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక్క మెడికల్ కాలేజ్ కూడా కట్టలేకపోయారని, ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తుండడం విడ్డూరమన్నారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ కిషోర్, కోడిరమణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ సివిల్ సప్లస్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు దేరంగుల చంద్రమౌళి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నూరు బాషా సంఘ చైర్మన ఓతురు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైసిపి ప్రచార కార్యదర్శిగా పఠాన్ అజ్మత్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటి పట్టణానికి చెందిన ముఖ్య వైకాపా కార్యకర్త అయిన తనను జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు పఠాన్ అజ్మతుల్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో పార్టీ ప్రచార బాధ్యతలను అప్పగించినందుకు గత ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అభివృద్ధి గురించి ప్రచారాన్ని ప్రజలలో తీసుకెళ్తూ, అన్ని నియోజక వర్గాలలో నా వంతు కృషి చేస్తానని చెప్పారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అమరనాథ రెడ్డి, కృతజ్ఞతలు తెలియజేశారు.

పైప్‌లైన్‌కు మరమ్మత్తులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని 28డివిజన్ నందు మాసాపేట వాటర్ ట్యాం క్ వద్ద వాటర్ పైప్ లైన్ పగిలిపోవడంతో కొన్ని విధులకు కలుషిత నీరు వస్తున్నందున అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించామని 28వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆరిఫుల్లా బాషా తెలిపారు. వారు మాట్లాడుతూ పైప్లైన్ పగిలిపోవడంతో కొన్ని వీధులకు కలుషిత నీరు వెళ్లడంతో ప్రజల నుండి ఫిర్యాదు అందిందని తెలిపారు. ప్రజల ఫిర్యాదును కమిషనర్ మనోజ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన స్పందించి వెంటనే పోక్లైన్, సిబ్బందిని పిలిపించి వాటర్ పైప్ లైన్ మరమత్తులు చేయించామని తెలిపారు. ప్రజా సమస్యలు చెప్పిన వెంటనే స్పందించిన కమిషనర్ కు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.

మాకు న్యాయం చేయాలి

- బాధితులు నజీర్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలోని ఇందిరమ్మ సర్కిల్ సమీపంలో ఉన్న హొటల్ ఎదురుగా ఉన్న ఇంటి పై అంతస్తును పడగొడతామని మున్సిపల్ అధికారులు చెప్పడం సమంజసం కాదని బాధితుడు నజీర్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం అధికారులకు తీరు నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి ఇక్కడ జీవిస్తున్నామని తెలిపారు. మొదటి అంతస్తు కోసంట అంతస్తు కోసం కార్పొరేషన్ అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నామని తెలిపారు. కొందరి వ్యక్తుల ప్రోత్బలంతో మా ఇంటిని కూల్చాలని మున్సిపల్ అధికారులు చెప్పడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరు మారకపోతే ఆత్మహత్య చేసుకునేందుకు కూడా వెనుకాడమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీధిలో అనేక భవనాలు ఇంక్రోచ్మెంట్ ఉన్న తమ భవనాన్నే కూల్చేందుకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు కక్షపూరిత ధోరణి మానుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు సోహెల్ మహమ్మద్ నసీం ఖాన్ షాహిర్ ఖానమ్, పాల్గొన్నారు.

భూ ఆక్రమణల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాలు వారిగా పేదలకు 2007 సంవత్సరం నుండి నేటి వరకు జరిగిన భూ ఆక్రమణలపై విచారణ చేస్తున్న రెవెన్యూ అధికారులు పారదర్శకంగా విచారణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెదుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ....... బ్రహ్మంగారిమఠం మండలంలో ఏళ్ల తరబడి పేరుకు పోయిన భూకబ్జాలను, భూ ఆక్రమణలను విచారణ చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక మైదుకూరు శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమే. దీనినీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి స్వాగతిస్తుంది. అయితే బ్రహ్మంగారి మఠం మండలంలో ఏదైతే విచారణకు ఆదేశించిన పేర్లలో 70% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలవే అని ఆయన అన్నారు. అయితే ఇందులో దళితుల పేరా భూ ఆక్రమణదారులు ఆక్రమించారా? లేదంటే దళితులే ఇంత చేశారా అనేది అర్థం కాని ప్రశ్నగా మారిందని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి సర్వే నెంబరును క్షుణ్ణంగా పరిశీలించి ఆక్రమణకు గురైన భూములను స్వాధీనపరుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు చేజర్ల రవి, నాగిపోగు రాజన్న, పెద్దలపల్లి మల్లేష్‌లు పాల్గొన్నారు.

ఐక్యతా మూలస్తంభం.. సర్దార్ పటేల్

విశాలాంధ్ర-మైలవరం: భారతదేశానికి ఐక్యత మూల స్తంభం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, తలమంచిపట్నం సబ్‌ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణలు పేర్కొన్నారు. భారతదేశ ఉక్కు మనిషి, అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా 'రాష్ట్రీయ ఏక్తా దివాస్' సందర్భంగా శుక్రవారం 'రన్ ఫర్ యూనిటీ'ని మండల కేంద్రంమైన మైలవరంలో ఎస్ఐ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే మండల పరిధిలోని తలమంచిపట్నం నుండీ చిన్నకొమెర్ల వరకు ఎస్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం

- మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె: కార్యకర్తల సమస్యలపై సమిష్టిగా కలసి పోరాడదాం అని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, తెలిపారు. శుక్రవారం మండలంలోని గుట్టపల్లి, ఎస్ సోమవరం, దేవపట్ల, రెడ్డివారిపల్లి, నాగిరెడ్డిగారిలపల్లి గ్రామాలలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయకుండా ప్రజా వ్యతిరేకతను కూడగడదామని కార్యకర్తలకు తెలియజేశారు. వైసిపి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి స్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని సుమారు 560 సంస్థానాలను విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్గారికీ దక్కుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ, పాలిటెక్నిక్ ఇంచార్జ ప్రతాప్ రావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రెడ్డయ్య పాల్గొన్నారు.

రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలి

విశాలాంధ్ర-మైలవరం: గ్రామాలలో ఉన్న రౌడీ షీటర్లపై కదలికలపై నిఘా ఉంచాలని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు తలమంచి పట్నం ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆదేశించారు. శుక్రవారం ఉదయం మండలంలోని తలమంచిపట్నం పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సర్దార్ జయంతిని నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో గొడవలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఆయా గ్రామాలలో నియమించబడిన సిబ్బంది నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలని అన్నారు. ఎవరైనా గ్రామాలలో గొడవలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎస్సైని ఆదేశించారు. స్టేషన్ రికార్డులను, ఆవరణ పరిశుభ్రత ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అనంతరం దాల్మియా సిమెంట్ పరిశ్రమలో పేలుడు పదార్థాలను నిలువచేసే ప్రదేశాన్ని తనిఖీ చేసి అప్రమత్తంగా ఉండాలని దాల్మియా సిబ్బందిని హెచ్చరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశాఖ ఉద్యోగికి పులివెందుల ఎన్జీజివోస్ సభ్యత్వం

విశాలాంధ్ర-పులివెందుల: ఎన్జీజిజి వోస్ పులివెందుల అసోసియేషన్ సభ్యునిగా పని చేయుటకు గతంలో అసోసియేషన్ నుంచి తొలగించ బడిన పులివెందుల వైద్య శాఖ ఉద్యోగి నరేష్ అభ్యర్థన మేరకు కడప జిల్లా ఎన్జీజివోస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులుకు సభ్యత్వం కల్పించారు. శుక్రవారం కడప జిల్లా ఏపీ ఎన్ జి జివో కార్యాలయంలో జరిగిన సమావేశంలో నరేష్ మాట్లాడుతూ తాను గత 12 సంవత్సరాల నుండి వ్యక్తి గత కారణాల వల్ల సంఘానికి దూరంగా ఉన్నానని. ఎన్జీజివోస్ సంఘములో పని చెయ్యాలన్న ఆసక్తితో గత నెలలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులుకు దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నామీద నమ్మకంతో నాకు సభ్యత్వం ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు శ్రీ.శ్రీనివాసులు సెక్రెటరీ నిత్యపూజయ్య, రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి రమణలకు కృతజ్ఞతలు తెలియజేచున్నానని నరేష్ అన్నారు, అలాగే తనకు ఎలాంటి భాద్యతలు అప్పగించినా అధిష్టానం సూచనల మేరకు నా కర్తవ్యాలను త్రికరణశుద్ధి గా నెరవేరుస్తానని తెలిపారు.

హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం మగ్ధూమ్ బాబా మహోత్సవం

విశాలాంధ్ర-నందలూరు: హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం మగ్ధూమ్ బాబా మహోత్సవం అని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు.మండలంలోని నందలూరు పంచాయతీలో వెలసిన మగ్దూం బాబా ఉరుసు మహోత్సవంలో ఆయన శుక్రవారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో చమర్తిని ఘనంగా ఆహ్వానించి దర్గాలో నిర్వహించిన ఉరుసు మహోత్సవానికి ఆయన హాజరై పూల చాందర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో పీఠాధిపతి మైనుద్దీన్ హుసేని ఆయనను పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆజాం భాష ఏర్పాటుచేసిన విందులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయ సాగర్, వెంకటరమణ, టిడిపి నాయకులు గంటా గోపి, రేవూరి వేణుగోపాల్, మా భాష, ఖలీద్, సయ్యద్ అమీర్, చుక్క యానాది, మోడ పోతుల రాము, సుబ్బ నరసయ్య, వెంకట శేషయ్య, హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.